AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.22/2025/SP/TS** **Date: 21-10-2025**

ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం.

శ్రీవారి దయవలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 23 నవంబర్ 2025 ను రాష్ట్ర పండుగగా ప్రకటించి అన్ని ప్రభుత్వ కార్యాలయములకు, జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు అందచేసిన విషయం విదితమే.

అన్ని జిల్లాల అధ్యక్షులు అక్టోబర్ 31 లోపు తమ జిల్లా కలెక్టర్ గారిని వ్యక్తిగతంగా కలసి, వారికి శివం నుండి మీరు స్వీకరించిన ట్రస్ట్ నివేదికలతో పాటు, మీ జిల్లాలోని కార్యక్రమములు జతపరచి కలెక్టర్ గారికి మీ బృందంతో వెళ్ళి వివరించి నవంబర్ 23వ తేదీ తప్పకుండా సంస్థ నిర్వహించు ముఖ్య కార్యక్రమంలో హాజరయ్యేలా ఆహ్వానించగలరు.

అదే విధముగా అన్ని మండల కేంద్రాలలో తహసీల్దార్, ఇతర జిల్లా మరియు మండల అధికారులను సంబంధిత సమితులకు ఆహ్వానించగలరు.

జాతి, మత, వర్గ, వర్ణ బేధములకు అతీతంగా సమాజములో ప్రముఖులు మొదలు సామాన్యుల వరకు 23 వ తేదీ శ్రీవారి జన్మదినోత్సవములో పాల్గొనేల సంస్థ కార్యక్రమాలకు తప్పకుండా ఆహ్వానించగలరు.

జిల్లా కలెక్టర్ గారు, తదితర పెద్దలు సమితి / మందిరం / కార్యక్రమానికి వచ్చినపుడు వారిచే జ్యోతి ప్రజ్వలన చేయించి, ముందుగా సంస్థ తరపున ఒక మంచి వక్త శ్రీవారి అవతార తత్వం, బోధలు, ప్రేమతత్వం వివరిస్తూ 20 నిమిషాలకు మించకుండా మాట్లాడి, కలెక్టర్ గారిని మాట్లాడమని అభ్యర్థించవలెను.

కలెక్టర్ / ఇతర అధికారులను మహానారాయణసేవ లేదా పిల్లలకు బహుమతి ప్రదానం లేదా రక్తదాన శిబిరం ప్రారంభం లేదా అర్హులైన వారికి అవసరమగు సామాగ్రి అందించడం లాంటి సేవలలో వ్యక్తిగతంగా పాల్గొనేలా ఒక చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయవలెను.

కార్యక్రమములో మంగళ హారతి ఆహ్వానించిన పెద్దలతో ఇప్పించవలెను.

**23** వ తేదీ భగవానుని **100**వ పుట్టుపండుగ కావున అన్ని సమితి మరియు భజన మండలిలలో అత్యంత వైభవంగా నిర్వహించవలెను.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు